## ప్రారంభమైన పోలీసు దేహదారుఢ్య పరీక్షలు


దేహదారుఢ్య పోటీలను తిలకిస్తున్న ఎస్పీ రమణకుమార్

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో గురువారం పోలీసు దేహదారుణ్య పరీక్షలను ప్రారంభం అయ్యాయి. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు జిల్లా ఎస్పీ యం రమణకుమార్ ఆధ్వర్యంలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షల్లో భాగంగా మొదటి రోజైన గురువారం 1600 మీటర్ల పరుగును జిల్లా ఎస్పీ యం రమణకుమార్ ప్రారంభించారు. డిసెంబరు 17వ తారీఖు వరకు పరీక్షలు కొనసాగుతాయని ఎస్పీ రమణకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షల్లో తొలి రోజు 6 వందల మంది అభ్యర్థులకు గాను 494 మంది అభ్యర్థులు హాజరయినట్లు పేర్కొన్నారు. ఫిజిక ల్ టెస్ట్ చీఫ్ సూపరిండెంట్, అదనపు ఎస్పీ బాలస్వామి, అదనపు ఎస్పీ ఉష విశ్వనాథ్ పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## పెద్దశంకరంపేటలో బీజేపీ శ్రేణుల సంబరాలు


సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

**పెద్దశంకరంపేట, డిసెంబర్8 ప్రభాతవార్త:** గుజరాత్‌లో భారతీయ జనతా పార్టీ దాదాపు 150కి పైగా అసెంబ్లీ స్థానాలను కైవసం చేసు కొని తిరిగి అధికారాన్ని నిలబెట్టుకోవడంతో పెద్దశంకరంపేటలో గురువారం మండల బీజేపీ నాయకులు బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కార్యకర్తలు స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్, నాయకులు శ్రావణ్, మంగళ కృష్ణ, దమ్ము సాయిలు, విశ్వనాథం, బొగడాల కృష్ణ, సురేష్, సంగమేశ్వర్, సాయిలు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

## రమేష్ ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రమేష్ ఆత్మహత్యకు కారకులైన కౌన్సిలర్ ప్రవీణ్‌తో పాటు పరోక్షంగా సహకరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సులను వెంటనే అరెస్టు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కౌన్సిలర్ ప్రవీణ్‌పై 306 సెక్షన్ కింద కేసు నమోదు చేసి ఇంతవరకు అరెస్టు చేయకపోవడాన్ని నిరసిస్తూ గురువారం బిజెపి అధ్వర్యంలో నల్ల గుడ్డలు కట్టుకొని నిరసన వ్యక్తం చేసి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. తన అత్మహత్యకు కారణం కౌన్సిలర్ ప్రవీణ్‌తో పాటు పరోక్షంగా మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సులే కారణమని సెల్ఫీ వీడియో తీసుకుంటు పురుగుల మందు తాగి అత్మహత్య చేసుకున్న నిందితులను అరెస్టు చేయడం లేదని మండిపడ్డారు. ప్రవీణ్‌తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు పేరు చెప్పిన పోలీసులు అతనిపై కేసు నమోదు చేయకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బాధిత కుటుంబాన్ని అదుకోవాల్సిన మంత్రి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అందోళనలు చేస్తామన్నారు. నిందితులను అరెస్టు చేసే వరకు బిజెపి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండ్ల జనార్ధన్, పత్రి శ్రీనివాస్ యాదవ్, తోడుపునూరి వెంకటేశం,నరసింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, రాజు, యాది, పద్మ, లక్ష్మీ, రమేష్, యాదన్‌రావు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయడానికే

## మన ఊరు మన బడి : కలెక్టర్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** చాల యేండ్ల నుంచి ఎలాంటి సదుపాయాలకు నోచుకొని ప్రభుత్వ పాఠశాలలను బాగుపర్చడానికి తీసుకవచ్చిన గొప్ప పథకం మన ఊరు మన బడి అని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం అయన దుబ్బాక నియోజక వర్గం మన ఊరు మన బడి పథకం కింద కేటాయించిన పాఠశాలల హెచ్‌ఎంలు, ఎస్‌ఎంసీ చైర్మన్లు, ఎంఈవోలు, ఎపిఓలు, ఇంజనీరింగ్ అధికారులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, నిర్మాణ ఏజెన్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా మొత్తంలో దుబ్బాక నియోజకవర్గంలో మన ఊరు మన బడి పథకం పనులు సరిగ్గా లేనందున అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటీ వరకు జరిగిన పనులను తప్పనిసరిగా ఎఫ్టిజీ జనరేట్ చేయాలని ఆదేశించారు. మలి విడత సమావేశంలోపు అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. సమావేశంలో డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాన్ డబ్బాలో గంజాయి చాక్లెట్లు

### -పోలీసుల అదుపులో ముగ్గురు


పోలీసుల అదుపులో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్న వ్యక్తులు

**పటాన్‌చెరువు, డిసెంబరు 8, ప్రభాతవార్త:** పాన్‌లు, సిగరేట్లు అమ్ముకోవాల్సిన పాన్ డబ్బాల నిర్వాహకులు గంజాయి చాక్లెట్లు అమ్ముతూ పోలీసులకు అడ్డంగా చిక్కిన సంఘటన పటాన్‌చెరువు నియోజకవర్గంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఎక్సైజ్ సిఐ సీతారామిరెడ్డి, ఎస్ఐ రాములు కథనం ప్రకారం పూర్తి వివకాలు ఇలాల ఉన్నాయి. పటాన్‌చెరువు నియోజకవర్గం పరిధిలోని ఇస్నాపూర్, పాశమైలారం పారిశ్రామిక వాడ ప్రాంతాల్లోని పాన్ షాప్ డబ్బాల్లో చార్మినార్ గోల్డ్ మునక్క పేరుతో 20రూపాయలకు ఒకటి చొప్పున గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆయా ప్రాంతాల్లో ఒరిస్సాకు చెందిన అనిమేషి బాస్, రంజిత బాద్ర, బ్రా మోహన్ పాత్రలు కొనసాగిస్తున్న పాన్ డబ్బాల్లో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తుండగా బుధవారం రాత్రికి దాడి చేసి పట్టుకున్నామన్నారు. మూడు దుకాణాల్లో 271గంజాయి చాక్లెట్‌లను స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు వారు పేర్కొన్నారు. పాన్ షాపులపై జరిపిన దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది టైటస్‌కుమార్, అఫ్జర్, సత్యనారాయణ, నాగేష్, యాదయ్య, చారి, గంగలక్ష్మి, అలేఖ్యలు పాల్గొన్నట్లు సిఐ వివరించారు.

## అధికారులపై దాడి.. ఇద్దరిపై కేసు

**కంది, డిసెంబరు 8, ప్రభాతవార్త:**
అక్రమంగా ఇటుకను, ఇసుక ఫిట్టర్‌ను నిర్వహిస్తున్న వారి ఆటలు కట్టించేందుకు వెళ్లిన మైనింగ్ శాఖ అధికారులపై హత్యాయత్నం చేసిన ఇద్దరిని గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... ఈ నెల 6వ తారీఖు రాత్రికి బ్యాతాల్ శివారులో అక్రమ వ్యాపారం సాగుతోందన్న నమ్మదగిన సమాచారం అందుకున్న మైనింగ్ అధికారి ప్రభాస్‌రెడ్డి, డ్రైవర్ బీరయ్యలపై బ్యాతాల్ తండాకు చెందిన రమావత్ మహేందర్ (22), రమావత్ రమేష్ (25)లు రాళ్లతోదాడి చేశారన్నారు. అధికారిపై హత్యాయత్నం చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

### ఎంఎల్ఎస్ పాయింట్‌లో

# నయాదందా


ఎంఎల్ఎస్ పాయింట్‌లో నిల్వ ఉంచిన బియ్యం సంచులు

## రేషన్ బియ్యం రీ సైక్లింగ్‌లో కొత్త కోణం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** నిరుపేదలకు అహార భద్రతే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ బియ్యం పంపిణీ జిల్లా అధికారుల ఉదాసీనత కొందరు అధికారులకు కాసుల పంట పండిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా అక్రమ రేషన్ రీ సైక్లింగ్‌లో పౌరసరఫరాల శాఖ ఉన్నత అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో కింది స్థాయి అధికారులకు కాసుల పంట పండిస్తున్నట్లు సమాచారం. మండల స్థాయి స్టాక్ పాయింట్లే కేంద్రంగా రేషన్ బియ్యం రీ సైక్లింగ్‌కు అధికారులు, అక్రమార్కులు నయాదందాకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది. ఉన్నతాధికారుల ఉదాసీనత, పేదలకు అందాల్సిన బియ్యం పక్కదారి పడుతున్నట్లు సమాచారం. పేద ప్రజలు మూడు పూటల కడుపునిండా అన్నం తినాలన్న సదుద్దేశ్యంతో తెల్ల రేషన్ కార్డుల్లో పేరు నమోదైన వారి పేరిట 6 కిలోల బియ్యం అందిస్తోంది. జిల్లాలోని 640 రేషన్ షాపుల ద్వారా 2లక్షల 93 వేల పేద కుటుంబాలకు ప్రతి నెల 5 వేల 8వందల 40 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇదిలా వుంటే రేషన్ షాపుల ద్వారా దొడ్డు రకం బియ్యం అందిస్తున్న నేపథ్యంలో చాలా మంది వినియోగదారులు దొడ్డు రకం బియ్యం తీసుకోవడానికి ఇష్టపడడం లేదని సమాచారం. ఇదే అదనుగా రేషన్ అక్రమరీ సైక్లింగ్‌కు కొందరు తెరలేపినట్లు సమాచారం.

**రేషన్ డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ కేంద్రంగా..?**

దొడ్డు రకం బియ్యం వినియోగానికి వినియోగదారులు ఇష్టపడని నేపథ్యంలోబియ్యం రీ సైక్లింగ్‌కు కొందరు అక్రమార్కులు తెరలేపారు. అక్రమసంపాదనే ధ్యేయంగా ఉన్నతాధికారుల ఉదాసీనతే అలుసుగా రేషన్ షాపుల్లో వినియోగదారులనుంచి బియ్యాన్ని కొనుగోలుకు తెరలేపారు. వినియోగదారులకు రూ.10 చొప్పున చెల్లించి బియ్యాన్ని రైస్‌మిల్‌యజమానులకు, కోళ్ళఫారాలకు అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం. వినియోగదారుల నుంచి కిలో రూ.10 చొప్పున రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్న డీలర్‌లు, అక్రమ మార్గాల్లో రూ.15 నుంచి 16 రూపాయల చొప్పున అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ దందాకు ఎంఎల్ఎస్ పాయింట్‌లో విధులు నిర్వహించే కీలక అధికారి సహకారం అందిస్తున్నట్లు అరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు రిసైక్లింగ్ దందాకు సహకరించే రేషన్ డిలర్లకే ముందుగా బియ్యం పంపిణీ చేస్తున్నట్లు కొందరు రేషన్ డిలర్లు వాపోతున్నారు.ప్రభుత్వం అందించిన ధాన్యానికి బదులు ఎఫ్‌సీఐకి అందించాల్సిన బియ్యాన్ని రేషన్ డీలర్లు, మధ్య వర్తుల ద్వారా సేకరించిన బియ్యాన్ని తిరిగి ఎఫ్‌సీఐకి అప్పగిస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఉదాసీనత, అక్రమార్కుల ధన దాహం వెరసి ప్రజాధనం కొందరికి కాసుల పంట పండిస్తుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పక తప్పదు.

## శివ్వంపేటలో పర్యటించిన అదనపు కలెక్టర్


మన ఊరు-మన బడి పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

**శివ్వంపేట, డిసెంబర్8 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం మెదక్ అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, స్థానిక ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణతో కలిసి పర్యటించడం జరిగింది. మండలంలోని చిన్నగొట్టి ముక్కుల గ్రామంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న పాఠశాల గదుల నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పాఠశాల గదుల నిర్మాణపు పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మండలానికి గుర్తింపు వచ్చేలా విద్యా వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా శివ్వంపేటలోని పాఠశాలను సందర్శించి విద్యార్థులను పలకరిస్తూ సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. మూత్రశాలలు నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల మంజూరైన జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి గాను కేటాయించిన స్థలాన్ని అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ పరిశీలించారు. అక్కడే ఉన్న జూనియర్ కళాశాల సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. శివ్వంపేట మండలం మరింత అభివృద్ధి విషయంలో పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్‌కు ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నర్సయ్య, ఎంపీడీవో కాసం నవీన్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు నువ్వుల దశరథ, ఉప సర్పంచి భిక్షపతిరావు, వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు.

## డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి

**మెదక్ రూరల్, డిసెంబర్8 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు డీసీఎం ఢీకొని టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై ఉన్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాతూర్ గ్రామ శివారులో గల మిషన్ భగీరథ పంప్ హౌజ్ వద్ద జరిగింది. రూరల్ ఎస్ఐ మోహన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హవేళిఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన రాజవోలు సిద్ధయ్య(54) పాతూరు గ్రామంలో కిరాణా కొట్టును నిర్వహిస్తున్నాడు. పాతూరు గ్రామానికి చెందిన దంతపల్లి కిష్టయ్య, రాజవోలు సిద్ధయ్యలు ఇద్దరూ మెదక్ నుండి టీవీఎస్ ఎక్సెల్‌పై మెదక్ నుండి పాతూర్ గ్రామానికి వస్తున్నారు. పాతూరు గ్రామ శివారులో మూలమలుపు తిరిగే క్రమంలో ఎదురుగా వేగంగా వస్తున్న డీసీఎం ఢీకొనడంతో బండిపై దంతెపల్లి కిష్టయ్య రోడ్డు ప్రక్కన పడటం, బండి ప్రక్కనే పడ్డ రాజవోలు సిద్ధయ్యపై నుండి డీసీఎం వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు రాజవోలు సిద్ధయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కూడవేళ్లి రామాలింగేశ్వర స్వామి ఆలయంలో హుండీ చోరీ


వివరాలను సేకరిస్తున్న క్లూస్ టీం

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), డిసెంబర్ 8, ప్రభాత వార్త:** భద్రత వైఫల్యంతో ఆలయ హుండి చోరికి గురైన సంఘటన అక్బర్‌పేటభూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కూడవెల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం జరిగింది. దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే ఆలయంలో అర్చకుడిగా పని చేస్తున్న సంకేత్ శర్మ, ఆలయ సిబ్బంది ప్రతి రోజులాగే బుధవారం సాయంకాలం పూజలు నిర్వహించి గుడిని మూసివేసి అర్చకుడు, సిబ్బంది తమతమ నివాసాలకు చేరుకున్నారు. గురువారం ఉదయం ఆలయ అర్చకుడు, సిబ్బంది కలసి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని శుభ్రపరుస్తున్న క్రమంలో ఆలయంలో హుండి కనబడక పోవడంతో భూంపల్లి పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించారు. సిఐ మున్నూరు కృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీంతో ఆలయ పరిసిరాలను పరిశీలించారు. ఆలయ అర్చకుడు సాంకేత్ శర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

## మహిళ సమైక్య భవనం ఎంతగానో ఉపయోగం

### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్/నంగునూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** మహిళలు సంఘటితం కావడానికి మహిళ సమైక్య భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఎల్లుపల్లి శివారులో మహిళ సమైక్య భవనం, వృద్ధాశ్రమం, మహిళా ప్రాంగణం భవన నిర్మాణాలకు గురువారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒకే ప్రాంగణంలో 9 నెలల్లో రూ. కోట్లతో భవనాలు నిర్మించి వినియోగంలోకి తేస్తామన్నారు. పేదల కోసం కోటి రూపాయాలతో వృద్ధాశ్రమం నిర్మించడం జరుగుతుందన్నారు. తెలంగాణ వస్తే ఏమొచ్చింది అని కొంత మంది పనికి మాలిన వారు మాట్లాడుతున్నారని తెలంగాణ వచ్చిన తర్వాత టిఆర్ఎస్ సర్కారు హయాంలో ఎంతో మార్పు వచ్చిందన్నారు.కళ్యాణ లక్ష్మీ వలన సమాజంలో గొప్ప మార్పు వచ్చిందని దీంతో బాల్య వివాహాలె తగ్గిపోయయన్నారు. 78 శాతం కాన్పులు ప్రభుత్వ అసుపత్రుల్లోనే అవుతున్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలో బీడీ కార్మికులను ఎవరు పట్టించుకోలేదన్నారు. వేసవి కాలంలో వడ్లు కొనమని కేంద్రం మొండికేస్తే నేడు వడ్లు పంపాలని ఇతర రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రాన్ని కోరుతున్నాయన్నారు. తెలంగాణలోనే వడ్లు ఎక్కువ పండుతున్నాయన్నారు. జిల్లాలో మహిళ భవనం లేని ఊరు ఉండకుంగా వంద శాతం అన్ని గ్రామాల్లో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**కాళేశ్వరం నీళ్లు తెచ్చి నంగునూర్ పెద్దవాగులో నింపుతాం : మంత్రి హరీష్‌రావు**

యాసంగిలో కాళేశ్వరం నీళ్లు తెచ్చి నంగునూర్ పెద్ద వాగులో నింపుతామని రాష్ట్ర అర్థిక,అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నంగునూర్ మండల పరిధిలోని గట్లమల్యాల గ్రామంలో గురువారం 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్, సామూహిక గొర్రెల షెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వడ్లు కొనుమంటే..బిజెపి ప్రభుత్వం నూకలు బుక్కమని తెలంగాణ ప్రజలను అవహేళన చేసిందన్నారు. సిఎం కెసిఅర్ నాడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నంగునూర్ మండల వాగు అవతలి గ్రామ ప్రజలకు మేలు చేకూరేలా దవాఖన తెచ్చారని గుర్తు చేశారు. పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గట్లమల్యాల గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కార్య క్రమంలో అయిల్‌ఫెడ్ సంస్థ వైస్ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, డిఎం అండ్‌హెచ్ఓ కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు


నిధులు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న బండ ప్రకాష్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** ముదిరాజ్ మహాసభ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులి మామిడి రాజు గారి చేతుల మీదుగా గురువారం నాడు సంగారెడ్డి పట్టణ ముదిరాజ్ భవనం రెండవ అంతస్తు నిర్మాణానికి గాను మన ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దలు, ఎంఎల్సీ బండ ప్రకాష్ నిధుల నుండి 5 లక్షల రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్, జిల్లా కోశాధికారి చాపల హన్మంతు, ఉపాధ్యక్షులు విజయభాస్కర్, మల్లేశం, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శి సుధాకర్, సంగారెడ్డి పట్టణ గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, ఉపాధ్యక్షులు తిరుమల రావు, శ్రీనివాస్, రామకృష్ణ, పిఎంఆర్ యువసేన పట్టణ అధ్యక్షులు సాయి బాషా, చందు, నర్సింలు, నందు, తదితరులు పాల్గొన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న గోపి

## సిఎస్ఆర్ నిధులను తరలిస్తున్న మంత్రి హరీష్‌రావు

### -బిజెపి రాష్ట్ర నాయకులు జంగం గోపి

**జహీరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా పరిశ్రమలు సామాజిక బాధ్యతగా ఖర్చు చేసే సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులను సిద్దిపేట ప్రాంతానికి సిద్దిపేట ఎమ్మెల్యే, రాష్ట్ర అర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తరలించుకుపోతున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు జంగం గోపి ఆరోపించారు. స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావును డమ్మీగా చేస్తూ తన ప్రాంతానికి ఇక్కడి నిధులు తరలించుకుపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బుధవారం పట్టణంలోని తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జంగం గోపి మాట్లాడుతూ కోట్లాది రూపాయలను మంత్రి గద్దలా ఇక్కడి నుంచి నిధులను తరలిస్తున్నా ఎమ్మెల్యే కాని, ఇతర పార్టీల నాయకులు కాని ప్రశ్నించకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సిఎస్ఆర్ నిధుల దారి మళ్లింపుపై సిబిఐకి ఫిర్యాదు చేస్తానని ప్రకటించారు. స్థానికులకు కర్మాగారాల్లో ఉద్యోగాలు కల్పించకుండా సిద్దిపేట వాసులకు ప్రాదాన్యత ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.

**ధరణి పేరుతో భూదందా**

తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌తో అధికార పార్టీ నాయకులు భూదందాకు పాల్పడుతున్నారని జంగంగోపి విచారం వ్యక్తం చేశారు. ధరణితో ఫారెస్టు, వక్ఫ్, నిషేదిత భూములుగా చూపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ తక్కువ ధరకే భూములను కొనుగోలు చేసుకుని అక్రమంగా కోట్లకు పడగలెత్తుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే శాసన సభ ఎన్నికల్లో డమ్మీ అభ్యర్థులను కాకుండా దమ్మున్న శాసన సభ్యుడిని ఎన్నుకోవాల్సిన అవసరం నియోజకవర్గ ప్రజలపై ఉందని గుర్తు చేశారు. సమావేశంలో మండల బిజెపి అధ్యక్షులు అనిల్ రాథోడ్, నయకులు దినేష్ యాదవ్, నరేష్ నాయక్,రాము ముదిరాజ్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ ఉల్లంఘనలకు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు

### చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** గవర్నర్ల వ్యవస్థ, కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ ఉల్లంఘనలకు వ్యతిరేకంగా ఈనెల 29న దేశ వ్యాప్తంగా సీపీఐ అధ్వర్యంలో అందోళనలు చేపడుతున్నట్లు అ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తెలిపారు. గురువారం అయన హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇండ్లను అక్కడక్కడ శాంపిల్‌గా ఇస్తున్నారని అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఈనెల 21న అన్ని మండలాల తహశీల్దార్ కార్యాలయాల ఎదుట సీపీఐ అధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. సిఎం కెసిఅర్ అసెంబ్లీలో ప్రకటించిన మేరకు రాష్ట్రంలో సర్వే నంబర్ల వారిగా సమగ్ర భూ సర్వే చేయాలన్నారు. చెరువులు, కుంటలు సమాజ పరంగా ఉన్న భూములు వ్యక్తుల పరం అవుతున్నాయన్నారు. సీబీఐ, ఐటీ, ఈడీ దాడులు జరుగుతున్న నిజనిర్ధారణ ఫలితాలు రావడం లేదని ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మంద పవన్, గడిపె మల్లేశం, ఎడల వనేష్, బెక్కంటి సంపత్, జనగాం రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి


కలెక్టర్‌కు ఆహ్వాన పత్రికను అందిస్తున్న దృశ్యం

## కలెక్టర్‌కు మల్లన్న కళ్యాణోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

**కొమురవెల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** ఈనెల 18న నిర్వహించనున్న కొమురవెల్లి మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవానికి రావాలని కోరుతూ కలెక్టర్‌కు గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఆలయ ఈవో బాలాజీ, పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** స్వేచ్ఛ సమానత్వం సోదరభావాన్ని అందించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ పిలుపునిచ్చారు. 73వ భారత రాజ్యాంగ దినోత్సవం నుంచి జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు డిబిఎఫ్ చేపట్టిన భారత రాజ్యాంగ ప్రచారోద్యమ కరపత్రాలను గురువారం అక్బర్‌పేట-భూంపల్లి మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వేషాన్ని వ్యతిరేకిస్తూ భారత రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రప్రభుత్వం తెచ్చిన ఇడబ్ల్యుఎస్ పదిశాతం రిజర్వేషన్‌లను రద్దు చేయాలన్నారు. బిజెపి రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలన్నారు. కార్యక్రమంలో దుబాషి సంజీవ్, భూంపల్లి మధు, నరేష్, రాజు లెనిన్, స్వామి, కృష్ణహరి, గణేష్, లక్ష్మణ్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో భూంపల్లి విద్యార్థికి సిల్వర్ మెడల్


సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థిని సనా్మనిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** గతనెల రాష్ట్రంలో నిర్వహించిన అండర్-14 విభాగం హైజంప్‌లో సిద్దిపేట జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన భూంపల్లి విద్యార్థి నందు మెరిట్ అధారంగా స్టేట్‌లో సెలక్షన్ అయ్యారు. తెలంగాణ మొత్తం 33 జిల్లాల నుంచి విద్యార్థులు హై జంప్ పోటీలో పాల్గొన్నారు. అందులో బుధవారం హైదారాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన హై జంప్ పోటీలో బోయిని నందు 1.51 మిటర్స్ జంప్ చేసి తెలంగాణలో రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మోడల్ సాధించారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య నందును, తల్లిదండ్రులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## కర్షకుల సమస్యలను పరిష్కరించండి

### -ఆల్ ఇండియా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు సుక్‌పాల్ సింగ్


మాట్లాడుతున్న సుక్‌పాల్ సింగ్

**పాపన్నపేట, డిసెంబకు 8, ప్రభాతవార్త:** ధరణిపోర్టల్ లోపభూయిష్టంగా మారిందని, భూస్వాములకు అనుకూలంగా ధరణి కాసులు కురిపిస్తోందని, రైతులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయని ఆల్ ఇండియా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు సుక్‌పాల్ సింగ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్‌అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్‌రెడ్డిలు ఆరోపించారు. శుక్రవారం ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఢిల్లీకి చేరుకున్న నాయకులు సుక్‌పాల్‌సింగ్‌తో మాట్లాడారు. వరి మద్దతుధర పెంచాలని కోరారు. తెలంగాణలో ప్రవేశ పెట్టిన ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల రుణమాఫీని ఏకకాలంలో వెంటనే మాఫీ చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్‌సెల్ అధ్యక్షులు కోదండరెడ్డి, తెలంగాణలోని ఆయా జిల్లాల కిసాన్ సెల్ ప్రతినిధులు పాల్గొన్నట్లు ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.

## కెసిఆర్ పాలనలో భ్రష్టుపట్టిన విద్యా వ్యవస్థ

### -బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్

**గజ్వేల్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్ పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం భారతీయ జనతా యువ మోర్చ గజ్వేల్ నియోజకవర్గ, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో విద్యా వ్యవస్థ భ్రష్టుపట్టిందని, రాష్ట్రంలో విద్యార్థులకు వసతుల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కెసిఆర్ కుటుంబం మాత్రమే శరవేగంగా అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో మన బడి కార్యక్రమం మందకొడిగా సాగుతుందని, విద్యా సంవత్సరం సగం పూర్తయినా అరకొర పనులు తప్ప ఎక్కడా పాఠశాలలను అభివృద్ధి చేయలేదన్నారు. బూటకపు హామీలతో రాష్ట్రంలో ఉన్న యువతను మోసం చేస్తున్నారన్నారు. 2018 ఎన్నికల ముందు నిరుద్యోగ భృతిని ఇస్తామని చెప్పి 48 నెలలు గడిచినా నిరుద్యోగ భృతిని ఇవ్వలేదన్నారు. అనంతరం బిజెవైఎం గజ్వేల్ పట్టణ అధ్యక్షునిగా ఆర్‌కె.యాదవ్, బిజెవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శిగా పెద్దపుల్ల రాజేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం మహిపాల్‌యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు రజినికాంత్, గుర్రం శ్రీధర్, స్వామి, కర్ణాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, నితిన్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్‌కె.యాదవ్‌కు నియామకపత్రం అందజేస్తున్న మనోహర్‌యాదవ్

# గౌరవెల్లి ప్రాజెక్టుపై కాంగ్రెస్ మొసలి కన్నీరు

### జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజారెడ్డి


మాట్లాడుతున్న రాజారెడ్డి

**హుస్నాబాద్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** గౌరవెల్లి ప్రాజెక్టు అంశాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధికోసం వాడుకుంటూ మొసలి కన్నీరు కారుస్తోందని జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వాలు గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేశారని అన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. ఇటీవలే ట్రయల్ రన్ కూడా విజయవంతం చేశారని తెలిపారు. దాదాపు 90 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. కొంత మంది భూ నిర్వాసితులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సతీష్‌కుమార్ భూ నిర్వాసితులతో పలు మార్లు చర్చలు జరిపి న్యాయం చేయడానికి చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. భూ నిర్వాసితులను ఆదుకుంటామని మంత్రి హరీష్‌రావు ఇటీవల హుస్నాబాద్ పర్యటనకు వచ్చినప్పుడు భరోసా ఇచ్చారని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయి రైతులకు సాగు నీరు అందితే టిఆర్ఎస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన అప్రతిష్ట పాలు చేయడానికి రైతులకు సాగునీరు రాకుండా అందకుండా కుట్రలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇతర ప్రాజెక్టుల నిర్మాణాలకంటే గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఎక్కువ నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రైతు సంక్షేమంతో పాటు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం సరి కాదని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎవరూ ఎన్ని కుట్రలు పన్నినా గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించడమే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అకుల రజిత వెంకన్న, భూక్యమంగ, ఐలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, కాసర్ల అశోక్‌బాబు, బొజ్జ హరీష్, అకుల వెంకన్న, అయూబ్, క్రాంతికుమార్, గందె చిరంజీవి, గోనెల మధుకర్, విజయభాస్కర్, రవీందర్, అనిల్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్‌చ రాజిరెడ్డి, ఇంతియాజ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.


మర్కుక్‌లో క్షేత్ర ప్రదర్శన నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

## వెద సాగుతో అధిక దిగుబడి : ఏవో

**మర్కుక్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):** వెద సాగు చేసిన రైతులకు అధిక దిగుబడి వచ్చిందని, మిగతా రైతులు వెద సాగుపై మొగ్గు చూపాలని మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి తెలిపారు. మర్కుక్ గ్రామంలో వెద పద్ధతిలో వరి సాగు చేసిన రైతు రాజన్నగారి నర్సింహారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో గురువారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలో సుమారుగా 120 ఎకరాల్లో వెదజల్లే పద్ధతి ద్వారా వరి సాగు చేశారని తెలిపారు. వరిలో విత్తనం వెదజల్లే పద్ధతిలో రైతాంగానికి అనేక లాభాలు ఉన్నాయని, నారుమడి పద్ధతిలో ఎకరాకు 20 నుండి 30 కేజీల విత్తనాలు అవసరముంటుందని, నారు పెరగడానికి 30 రోజుల సమయం, రూ. 2 వేలకు పైగా ఖర్చు రాగా, వరి నాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుండి రూ.6వేల వరకు ఖర్చు అవుతుందన్నారు. వెదజల్లే పద్ధతిలో సాగు చేసినట్లయితే ఎకరానికి 8 నుండి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరముండగా కూలీల ఖర్చు ఉండదన్నారు. కేవలం ఒక వ్యక్తి రోజుకు మూడు ఎకరాల వరకు వెదజల్లే పద్ధతిలో సాగు చేసుకోవచ్చన్నారు. ఈ సాగు ద్వారా రైతుకు రూ.6వేల నుండి రూ.8వేల వరకు ఖర్చు మిగులుతుందని, రైతులు వెదజల్లే పద్ధతిపై మొగ్గు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు విష్ణువర్ధన్, రజినికాంత్, రైతులు జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

## నెరవేరిన కుకునూర్‌పల్లి ప్రజల కల


మంత్రిని కలిసి మొక్కను అందిస్తున్న సర్పంచ్‌లు

**కొండపాక, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసినందుకు గురువారం మంత్రి హరీష్‌రావును నూతన మండల పరిధిలోని సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి మొక్కలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఎన్నో ఏళ్ల కళను నేరవేర్చిన సీఎం కేసీఆర్‌కు, సహరించిన ఎంపి కొత్త ప్రబాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన మండల కేంద్రంలో తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ అశాజ్యోతిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కుకునూరుపల్లి పరిధిలోని ఎల క్ట్రికల్ యూనియన్ నాయకులు సర ంచ్ పొల్కంపల్లి జయంతిని, తహసీల్దార్ అశాజ్యోతిని శాలువాలతో సన్మాంచించారు. మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరారు. కార్యక్రమలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, వైస్ ఎంపిపి దేవిరవీందర్, సర్పంచ్‌లు కర్రోళ్ల కనకయ్య, కిరణ్‌కుమార్ చారి, బచ్చలి మహిపాల్, తాడ ం దశరథం, పావని కనకరాజు, కల్పనస్వామి, రెడ్డబోయిన కనకయ్య, మాజీ సర్పంచ్ బొడపట్ల శివ ఐలం, అత్మకమిటీ డైరెక్టర్ పాల శంకర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోల రవీందర్, కోరే చరణ్, కృష్ణ, కర్ణాకర్, సమ్మయ్య, నర్సింలుగౌడ్, బాబు, రాజు, రవి పాల్గొన్నారు.

## నీటి శుద్ధి ప్లాంట్ ప్రారంభం

**మెదక్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** గ్రామాభీవృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని చందాపూర్ సర్పంచి పడాల రమాదేవి అన్నారు. గురువారం రాసి సీడ్స్ విత్తనాల పరిశ్రమ సౌజన్యంతో ఏర్పాటుచేసిన నీటి శుద్ధి ప్లాంట్‌ను ఆమె ప్రారంభించారు. గ్రామస్తులకు ఉచితంగా తాగునీటిని అందించడానికి సహకరించిన పరిశ్రమ యజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రాసి సీడ్స్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ప్రజలు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి నర్సింలు, ప్రాథమిక సహకార సంఘం సొసైటి వైస్ చైర్మన్ కృష్ణాగౌడ్, పోతరాజు సత్యనారాయణ, పరిశ్రమ సిబ్బంది నన్న బచ్చ రచ్చ,రామ్ చంద్ర జాట్, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి

## రహదారుల అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు

### ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**బెజ్జంకి, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని రోడ్లు, కల్వర్టుల మరమ్మతులు, నూతన రోడ్డు నిర్మాణాలకు రూ.25 కోట్ల నిధులు మంజూరు వచ్చినట్లు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు అనుసంధానంగా డబుల్ రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ నిధుల నుంచి రూ. 25 కోట్ల మంజూరు వచ్చాయన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న ఇతర పార్టీ నాయకుల విమర్శలకు అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతున్నామన్నారు. త్వరలో నిరుపేదల స్వంతింటి కళ నేరవేర్చేందుకు అర్హులను ఎంపిక చేసి స్వంత జాగాలో ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.3 లక్షల నగదును మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. సమావేశంలో ఎంపిపి లింగాల నిర్మల, కో-అప్షన్ సభ్యులు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఘన సన్మానం


చెన్నాయిపల్లిలో మానసను సన్మానిస్తున్న చెన్నాయిపల్లి గ్రామస్తులు

**మెదక్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం చెన్నాయిపల్లి గ్రామానికి చెందిన మానస ఇటీవల భాగ్యనగరంలో నిర్వహించిన నేషనల్ కరాటే కుంగ్‌ఫై ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని కరాటే విభాగంలో బంగారు బహుమతి సాధించింది. గురువారం గ్రామస్తులు ఆమెను ఘనంగా సన్మానించారు. పేద ఇంటిలో పుట్టి ఘన విజయం సాధించిందని, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని వారు కోరారు.

## రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**మెదక్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని డిసిసి ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షుడు పోతరాజు రమణ అన్నారు. హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో రమణ ఆధ్వర్యంలో చిన్నశంకరంపేటలోని చౌరస్తా వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలను జరుపుకున్నారు. అనంతరం మండల అధ్యక్షుడు పోతరాజు రమణ మాట్లాడుతూ హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించినట్లుగానే రాష్ట్రంలో కూడ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. త్వరలోనే టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీమన్నారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదయ్, పట్టణ అధ్యక్షుడు సుంకరి వెంకటేష్ గౌడ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


చిన్నశంకరంపేటలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

# పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

### మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**అక్కన్నపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** హుస్నాబాద్ నియోజకవర్గ బరిలో ఉంటామని.. పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సీపీఐ మండల కార్యాలయాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం పార్టీ జనరల్ బాడీ సమావేశానికి మాచర్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించిగా ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో పల్లె పల్లెకు సీపీఐ ప్రజల వద్దకు సీపీఐ నినాదంతో గ్రామాల పర్యటన చేపడుతామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎర్ర జెండా ఎగరవేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో ప్రతి ఒక్కరూ జిల్లా స్థాయి నుంచి గ్రామ శాఖ కార్యకర్తల వరకు కృషి చేయాలన్నారు. పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముందు అక్కన్నపేట గ్రామస్థులు డప్పు చప్పుళ్ళ, కోలాటాలతో ఆయనకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్ముల భాస్కర్, జాగిరి సత్యానారాయణ, గడిపె మల్లేష్, ఎడల వనేష్, జేరిపోతుల జనార్ధన్, మిట్టపల్లి మొండయ్య, బొజ్జపురి రాజు, కొమురయ్య, మధు, పర్శరాములు, శ్రీనివాస్, సరోజన క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.


అక్కన్నపేటలో సీపీఐ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చాడ వెంకటరెడ్డి


నియామకం పత్రాలు అందిస్తున్న దృశ్యం

## వడ్డెర సంఘం కమిటీల ఏర్పాటు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు దండుగుల రాజ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి అలకుంట మహేందర్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ కమిటీలను ప్రకటించారు. ఆయా కమిటీల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనవారికి నియామక పత్రాలు అందజేశారు. నూతన కమిటీలు జిల్లా గౌరవ అధ్యక్షులుగా పల్లెపు రాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కొమ్మ రాజుల నర్సింలు, దండు ఎల్లయ్యలను నియమించారు. జిల్లా యూత్ కమిటీలో పల్లెపు శ్రీకాంత్, బోదాసు సుధాకర్‌లను అధ్యక్ష, కార్యదర్శులుగా నియమించారు. సిద్దిపేట నియోజకవర్గ కమిటీలో అధ్యక్షులుగా గోడెండ్ల యాదగిరి, ఉపాధ్యక్షులుగా బోదాసు నర్సింలును నియమించారు. సిద్దిపేట మండల అధ్యక్షులుగా సంపంగి తిరుపతి, చిన్నకోడూరు మండల అధ్యక్షులుగా కొమ్మరాజుల ఐలయ్య, నారాయణరావుపేట మండల అధ్యక్షులుగా బోదాసు అశోక్, కొండపాక మండల అధ్యక్షులుగా బోదాసు మల్లేశంలను నియ మించారు. సిద్దిపేట పట్టణ కమిటీ అధ్యక్షులుగా శివరాత్రి బాలయ్య, కార్యదర్శులుగా బోదాసు చంద్రశేఖర్, అలకుంట రవిలను నియమించారు. పట్టణ యూత్ కమిటి అధ్యక్షులుగా దున్నపోతుల నాగరాజు, కార్యదర్శిగా కొమ్మరాజుల రాజు, దన్న నరేష్‌లను నియమించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి అలకుంట మహేందర్ మాట్లా డుతూ వడ్డెరులు ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యంగాఉంటనే హక్కులు సాధ్యమవుతాయన్నారు. సంఘాన్ని మరింత పటిష్టం చేయడానికి నూతన కమిటీలు కృతనిశ ్చయంతో పని చేయాలన్నారు. కలిసికట్టుగా కుల ఐక్యత కోసం ముందుకు సాగుదామన్నారు.

## సంకల్ప సిద్ది గల ప్రాంతం సిద్దిపేట

### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**


అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి హరీష్‌రావు

అయ్యప్పస్వామి అశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని.. సంకల్ప సిద్దిగల ప్రాంతం సిద్దిపేట అని మంత్రి హరీష్‌రావు అన్నారు. క్యాంపు కార్యాలయంలో గురువారం అయ్యప్ప పడిపూజ..బిక్షా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు అయ్యప్ప పడి పూజలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అయప్ప దీక్షాపరులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, ధర్మవరం బ్రహ్మం, కొండం సంపత్‌రెడ్డి, జాప శ్రీకాంత్‌రెడ్డి, మారెడ్డి రవీందర్‌రెడ్డి, పాల సాయిరాం, కోల రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి అందజేత

**మర్కుక్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ గడ్డం ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని యూసుఫ్‌ఖాన్‌పల్లి-గంగాపూర్ గ్రామానికి చెందిన శ్రీరాం దశరథ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సహకారంతో మంజూరైన రూ.30వేల చెక్కును లబ్దిదారునికి సర్పంచ్ గడ్డం ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని, ఇలాంటి అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు ఉన్నారు.

## సిద్దిపేటలో సమీకృత మార్కెట్ యార్డు

**రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**
సిరిసిల్ల అగ్రికల్చర్ కాలేజీ బిఎస్సీ థర్డ్ ఇయర్ విద్యార్థులు, ప్రొఫెసర్లు తమ ప్రాజెక్టు వర్క్‌లో భాగంగా గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత మార్కెట్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్‌లోగల సౌకర్యాలను వారు తిలకించారు. రైతుల యొక్క కూరగాయల వేలంపాటను చూసి సంతోషం వ్యక్తం చేశారు. నిష్పక్షపాతం జరుగుతున్న వేలంపాట వారిని మరింత ఉత్సహపరిచింది. మార్కెట్ అదాయ వ్యయాలు, మార్కెట్ నిర్వహణ అడిగి తెలుసుకున్నారు. చేపల, మటన్ మార్కెట్‌లో గల సౌకర్యాలు, మహిళలకు మార్కెట్‌లో ఉన్న సౌకర్యాలు, మంచి నీటి సదుపాయాన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు. సిద్దిపేటలో అధునాతన సౌకర్యాలతో మార్కెట్ ఉందని విద్యార్థులు, ప్రొఫెసర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, అగ్రికల్చర్ కాలేజ్ ప్రొఫెసర్లు డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ చిరంజీవి, విద్యార్థులు ఉన్నారు.


సమీకృత మార్కెట్ యార్డులో చేపల స్టాల్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

## రామకోటి రామరాజు తల్లి మృతి బాధాకరం

### -ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త): రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు తల్లి విజయలక్ష్మి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా గురువారం ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి రామకోటి రామరాజు నివాసానికి చేరుకొని మృతురాలు విజయలక్ష్మికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామరాజుకు సొంత ఇల్లు లేకపోవడంవల్ల పద్మశాలి సంఘం కార్యాలయం వద్ద అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయడం జరిగిందని, రామరాజుకు డబుల్ బెడ్‌రూం ఇల్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. తక్షణ సహాయం కింద రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు.

**ఆర్థిక సహాయం అందజేసిన అత్తెల్లి శ్రీనివాస్**

రామకోటి రామరాజు తల్లి విజయలక్ష్మి మృతి విషయం తెలుసుకున్న 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ రామరాజును పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట కౌన్సిలర్ రహీం, కో-ఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

## దళితులకు ఎనలేని సేవలు అందించిన భూమన్న

### దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు

**గజ్వేల్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):** దళితోద్యమ నిర్మాత తుమ్మ భూమన్న గురువారం మృతి చెందారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, పిసిసి డెలిగేట్ సభ్యుడు జశ్వంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, కౌన్సిలర్లు, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, దాసరి ఏగొండస్వామి, మైస రాములు, తుమ్మ శ్రీనివాస్, చిప్పల యాదగిరి, బ్యాగరి వేణులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతంలో భూమన్న చేసిన సేవలు ఎనలేనివన్నారు.

